
AP STATE SKILL DEVELOPMENT CORPORATION
(APSSDC)
Sushikshanath Samriddhihi
Andhra Pradesh State
Skill
Development Corporation
APSSDC
CONVERGENCE
TRAINING CENTRE
apssdcskilldevelopment
AP_Skill
APStateSkillDevelopment
1800-425-2422
1100
https://yuvanestham.ap.gov.in

# A 10 days programme on employability skills by AP Skill Development Corporation – for Unemployment youth in west Godavari on: 10-12-2018







AP STATE SKILL DEVELOPMENT CORPORATION
(APSSDC)


TE SKILL DEVELOPMENT CORPORATION
(APSSDC)
Welcome
To

# NEWS PAPER CLIPPINGS

## వృత్తి విద్యాకోర్సులకు మంచి ఉపాధి అవకాశాలు



కరస్పాండెంట్ రఘురాం

నరసాపురం టౌన్, డిసెంబరు 10: వృత్తి విద్యాకోర్సులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని వైఎస్ కళాశాల కరస్పాండెంట్ పి.రఘురాం అన్నారు. సోమవారం కళాశాల హెచ్ఆర్డీ సెంటర్‌లో ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ నిరుద్యోగులు స్కిల్ డవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందితే ప్రైవేట్ సంస్థల్లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల హెచ్ఆర్డీ సెంటర్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నామ న్నారు. పదిరోజుల పాటు రోజుకు రెండు బ్యాచ్‌లకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి కోశాధికారి అందే రామసతీష్, హెచ్ఆర్డీ సెంటర్ డైరెక్టర్ శ్రీనివాసరావు, రంగబాబు, మారుతీరావు, మహేశ్వరిలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 11 December 2018
https://epaper.andhrajyothy.com/

## వైఎన్ కళాశాలలో నైపుణ్య శిక్షణ




**కార్యక్రమంలో మాట్లాడుతున్న కశాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పోలిశెట్టి రఘురామారావు**

నరసాపురం: ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ద్వారా లబ్ధిపొందుతున్న వారందరికీ ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో వైఎన్ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. కళాశాల ఇన్‌చార్జ్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురామారావు ప్రారంభించారు. ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ ఎ. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూ స్కిల్స్, కంప్యూటర్ వినియోగం, ఏపీలో ఉన్న ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్ అందివ్వనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్. శ్రీనివాస్, జి.రంగబాబు, పీజీ కోర్సుల డైరెక్టర్ సీహెచ్. చింతారావు, మహేశ్వరి పాల్గొన్నారు.

సాక్షి Tue, 11 December 2018
https://epaper.sakshi.com/c/34

# విద్యార్థులకు నైపుణ్యతా శిక్షణ

నరసాపురం – ప్రభాతవార్త :
స్థానిక వైఎన్ కళాశాల హెచ్ఆర్‌డి సెంటర్‌నందు ఎపిఎస్ఎస్‌డిసి వారి సౌజన్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నైపుణ్యతా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కళాశాల ఇన్‌చార్జ్ కార్యదర్శి పోలిశెట్టి రఘురామారావు, ట్రెజరర్ డెలిగేట్ డాక్టర్ అందే రామసతీష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్ఎం మహేశ్వరి, పిజి డైరెక్టర్ డాక్టర్ ఎన్. చింతారావు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో నిరుద్యోగ భృతి పొందుతున్న వారికి ఉద్యోగ అవగాహన పెంచుకునే విధంగా సాఫ్ట్‌స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఎ. కృష్ణారెడ్డి, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, జి. రంగబాబు, మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అందే రామసతీష్

వార్త Tue, 11 December 2018
epaper.vaartha.com/c/34772147